క్లుప్తంగా

9న మండల సమావేశం

నిమ్మనపల్లె : మండల సర్వసభ్య సమావేశం ఈ నెల 9న (శనివారం) ఎంపీపీ నరసింహులు అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీఓ శేషగిరి రావు తెలిపారు. ఉదయం 10.30 గంటలకు జరిగే సమావేశానికి అధికారులు ప్రగతి నివేదికలతో హాజరు కావాలని ఆయన కోరారు.

లీగల్ మెట్రాలజీపై శిక్షణ

తంబళ్లపల్లె : మండలంలోని సచివాలయ ఉద్యోగులు లీగల్‌మెట్రాలజీపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని తంబళ్లపల్లె స్పెషల్ ఆఫీసర్ డీఎల్‌డీవో లక్ష్మీపతి తెలిపారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆరు మండలాల సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, ఉద్యోగులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. లీగల్‌మెట్రాలజీ అన్నమయ్య జిల్లా ఇన్‌స్పెక్టర్లు నాగరాజు, రమేష్‌కుమార్‌రెడ్డిలు లీగల్ మెట్రాలజీ నిర్వహణ, విధి విధానాలపై ప్రొజెక్టర్ ద్వారా లైవ్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేంద్రనాథ్, ఏవో ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు.

ఆలయ స్థలం ఆక్రమణపై ఫిర్యాదు

కలికిరి : మండలంలోని గుండ్లూరులో వెలసిన మూలస్థానమ్మ ఆలయం సమీపంలో ఉన్న స్థలం ఆక్రమణకు గురవుతున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు గురువారం డిప్యూటీ తహసీల్దారు సయ్యద్ అహ్మద్‌కు ఫిర్యాదు చేశారు. పురాతన కాలం నుంచి ఎంతో విశిష్ట కలిగిన ఆలయ స్థలంలో ప్రైవేటు వ్యక్తులు నిర్మాణాలు చేపట్టడానికి ప్రయత్నం చేస్తున్నారని, వీటిని అడ్డుకుని తొలగింపు చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే పోలీసులకు ఫిర్యాదు చేశారు.

వన్‌టౌన్ సీఐగా వలీబాషా



మదనపల్లె : మదనపల్లె వన్‌టౌన్ సీఐగా వలీబాషా గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న మహబూబ్ బాషా అన్నమయ్య జిల్లా ఎస్పీ కార్యాలయానికి బదిలీ కాగా, అనంతపురం జిల్లా ఎస్పీ కార్యాలయంలో పని చేస్తున్న వలీబాషా ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన్‌టౌన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకై ప్రజలు సహకరించాలని కోరారు.

దారి ఏర్పాటుకు సర్వే



సర్వే చేస్తున్న అధికారులు

రామసముద్రం : రామసముద్రం మండలం చెంబకూరు పంచాయతీ దిన్నిమీద దిగువ దళితవాడ గ్రామస్తులకు గురువారం సర్వేయర్, వీఆర్‌వోలు దారికి హద్దులు గుర్తించారు. గత కొన్నేళ్లుగా దారి లేక పాఠశాలకు వెళ్లే విద్యార్థులు సైతం అవస్థలు పడుతున్నారని గతంలో గ్రామస్తులు అధికారులకు విన్నవించారు. ఈ నేపథ్యంలో గ్రామానికి సంబంధించిన 145/1 సర్వే నంబరులోని ఓనిమిలో విద్యార్థులకు, గ్రామస్తులకు రోడ్డు సదుపాయం కల్పించేందుకు వీఆర్‌వో శేఖర్, సచివాలయ సర్వేయర్ శ్రీనివాసులు ఓనిమి సర్వే చేసి దారికి హద్దులు చూపించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ మండల అధ్యక్షుడు రాజేష్, గ్రామస్తులు కదిరప్ప, చిన్నప్ప, నాగరాజు, మునివెంకటప్ప, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

భారత్ సంకల్ప యాత్రపై అవగాహన

పెద్దతిప్పసముద్రం : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం వికసిత్ భారత్ సంకల్ప యాత్రపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ మహమూద్, ఎంపీడీవో గిరిధర్‌రెడ్డి, హౌసింగ్ ఏఈ శ్రీనివాసులు, ఈవోఆర్డీ యోగానంద్‌ల ఆధ్వర్యంలో మండలంలోని సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు కార్యక్రమం ముఖ్య ఉద్దేశాన్ని క్షుణంగా వివరించారు. ప్రధానంగా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై గ్రామసభల ద్వారా ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు.

బి.కొత్తకోట : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలపై మండలంలోని మొటుకు, గుడిపల్లె పంచాయతీల్లో వికసిత్ భారత్ సంకల్పయాత్ర సాగింది. గ్రామాల్లో ప్రచార రథం ద్వారా పథకాలపై ప్రచారం చేశారు. చిన్నారులు వివిధ వేషధారణల్లో అలరించారు. అధికారులు ఆయా గ్రామాల్లో అమలైన పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచులు గిరిజ, లక్ష్మీదేవి, వైఎస్సార్‌సీపీ నాయకులు రఘునాథరెడ్డి, కోఆప్షన్ సభ్యులు నాసిర్‌వలీ, బీజేపీ నాయకులు గోపాల్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, రామదాసు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

కలకడ : మండలంలోని రాతిగుంటపల్లె పంచాయతీలో శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు కన్వీనర్ కమలాకర్‌రెడ్డి, ఎంపీడీఓ పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. రాతిగుంటపల్లె, మాదిగపల్లె, శ్రీనివాసపురం, బీసీ కాలనీ, ఎగువబట్టావారిపల్లె గ్రామాలలో పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు ఇంటింటిని సందర్శిస్తారని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి పొందిన లబ్ధిని వివరించి, గ్రామాలలోని, వ్యక్తిగత సమస్యలను పరిష్కరించడం జరగుతుందన్నారు.

ప్రతి గ్రామం.. ప్రగతి పథం



పీలేరు : గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి



మదనపల్లె : తట్టివారిపల్లెలో ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే నవాజ్‌బాషా

పీలేరు : రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ పాలనలో ప్రతి గ్రామాన్ని ప్రగతి పథంలో నడిపించామని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని కాకులారంపల్లె పంచాయతీ పెద్దగాండ్లపల్లె, చిన్నగాండ్లపల్లె, కొత్తపల్లె, బందార్లపల్లె, తుమ్మలవారిపల్లె, యర్రదొడ్డిగారిపల్లెలో ఆయన విస్తృతంగా పర్యటించారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ప్రభుత్వం నుంచి అందించిన పథకాలను లబ్దిదారులకు చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా గ్రామ స్థాయి నుంచి అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సరికొత్త సంక్షేమ పథకాలు తీసుకొచ్చారని తెలిపారు. ప్రతి కుటుంబం ఏదో విధంగా ఆర్థికంగా ప్రయోజనం పొందినట్లు చెప్పారు. ప్రస్తుతం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు యదావిధంగా కొనసాగాలంటే మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని నిండుమనస్సుతో ఆశీర్వదించాలని కోరారు. గ్రామాల్లో ప్రజల నుంచి వచ్చిన సమస్యలను పరిష్కరించాలని అప్పటికప్పుడే సంబంధిత అధికారులను ఆదేశించారు. మర్రిమాకులపల్లెకు చెందిన మహేష్‌నాయక్ ఆరు నెలల క్రితం మృతి చెందగా, సీఎం రిలీఫ్ ఫండ్ కింద వారి కుటుంబ సభ్యులకు రూ.2 లక్షల చెక్‌ను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కంభం సతీష్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ దండు జగన్‌మోహన్‌రెడ్డి, నాయకులు జి.వి.రాకేష్ రెడ్డి, హరిణి, సురేష్‌కుమార్‌రెడ్డి, శ్యాంప్రసాద్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు షఫీ, ఉదయ్‌కుమార్, మోహన్‌రెడ్డి, మురళి, రమణ, అమరనాథరెడ్డి, చలపతి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులకే నేరుగా పథకాల లబ్ధి

మదనపల్లె : సంక్షేమ పథకాల లబ్ధిని మధ్యవర్తులతో సంబంధం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోనే వేస్తూ... వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పారదర్శక పాలన సాగిస్తోందని ఎమ్మెల్యే నవాజ్‌బాషా అన్నారు. గురువారం మండలంలోని తట్టివారిపల్లె పంచాయతీలో సర్పంచ్ సిద్ధలదీపా, వేమారెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. వైఎస్సార్‌సీపీ నాలుగున్నరేళ్ల పాలనలో ప్రతి కుటుంబానికి కలిగిన లబ్ధిని, అందజేసిన పథకాలను వివరించారు. జగనన్న ముఖ్యమంత్రి అయ్యాక, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో పంచాయతీలో జరిగిన అభివృద్ధిని తెలిపారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే వాటిని పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న ప్రవేశపెట్టిన వలంటీర్ వ్యవస్థ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ వ్యవస్థ ద్వారా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. సచివాలయం కేంద్రంగా అభివృద్ధి, సంక్షేమం జరుగుతోందన్నారు. వచ్చే ఎన్నికల్లో జగనన్నకు మద్దతిచ్చి మరోసారి సీఎంగా ఆశీర్వదించాలని ప్రజలను ఆయన కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ దండుకరుణాకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తట్టి శ్రీనివాసులురెడ్డి, వెలుగుచంద్ర, నీరుగట్టి రమణ, షేక్‌ఇస్మాయిల్, జేసీఎస్ కన్వీనర్ పోతబోలు నాగరాజ, కన్వీనర్లు తట్టి హరికృష్ణారెడ్డి, మోహన్‌రెడ్డి, ఆవుల సోమశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల స్థితిగతులు గుర్తించేందుకే కులగణన



తంబళ్లపల్లె : మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి సందప్ప

తంబళ్లపల్లె : సమాజంలో ప్రతి కుటుంబం సామాజిక, ఆర్థిక స్థితిగతులు గుర్తించేందుకే కులగణన కార్యక్రమాన్ని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టినట్లు ప్రత్యేక అధికారి, జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ సందప్ప తెలిపారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో కులగణనపై ప్రజాప్రతినిధులు, అధికారులు, సచివాలయ ఉద్యోగులు, కుల సంఘాల నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో 1931లో ఈ కులగణన జరిగిందన్నారు. రెండో సారి ఏపీలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. గ్రామ వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు ప్రతి ఇంటికి వెళ్లి సమాచారాన్ని సేకరించడం జరుగుతుందన్నారు. ప్రజలు ఇందుకు సహకరించాలన్నారు. దీని ద్వారా బడుగు, బలహీన వర్గాలు, వెనుకబడిన తరగతుల సమగ్ర అభివృద్ధికి కృషి చేయవచ్చన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి సమన్యాయం చేయాలనే దృక్పథంతో కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో సురేంద్రనాథ్, వైస్ ఎంపీపీ కరీమ్, కో ఆప్షన్ సభ్యులు జమాల్‌బాషా, రాష్ట్ర పద్మశాలి డైరెక్టర్ సురేంద్రనాథ్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

కులగణన పక్కాగా నిర్వహించాలి

నిమ్మనపల్లె : కులగణన సర్వే–2023ను పక్కాగా నిర్వహించాలని ఎంపీడీఓ శేషగిరిరావు అన్నారు. మండల పరిషత్ సమావేశ భవనంలో కులగణన సర్వేపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కులగణన సర్వే 9వ తేదీ నుంచి ప్రారంభమై వారం రోజులు కొనసాగుతుందన్నారు. సర్వేపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్ చేసి సిబ్బందికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సీఆర్ మంజుల, ఈఓపీఆర్డీ చలపతిరావు, ఎంఈఓ నారాయణ, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక



జైనాబ్‌ఖానంను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

కలకడ : జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు కోన ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని జైనాబ్‌ఖానం ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంగల్‌రాయుడు తెలిపారు. గురువారం ఆ విద్యార్థినిని పాఠశాలలో అభినందించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ ఎనిదవ తరగతి చదువుతున్న జైనాబ్‌ఖానం జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలలో రాణించి ఢిల్లీలో డిసెంబర్ 16 నుంచి 21వ తేదీ వరకు జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ప్రత్యేక శిక్షణ ఇచ్చిన ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయురాలు ఝాన్సీరాణిని, ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థిని జైనాబ్‌ఖానంను ప్రోత్సహించిన విద్యార్థిని తండ్రి అల్లాబక్షు ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

వినియోగదారుల హక్కులపై అవగాహన పెంచుకోవాలి



బహుమతి అందజేస్తున్న జిల్లా పౌరసరఫరాల అధికారి కె.రఘురాం

మదనపల్లె సిటీ : విద్యార్థి దశ నుంచే వినియోగదారుల హక్కులపై అవగాహన పెంచుకోవాలని జిల్లా పౌరసరఫరాల సంస్థ అధికారి కె.రఘురాం అన్నారు. గురువారం స్థానిక జ్ఞానాంబిక డిగ్రీ కాలేజీలో జాతీయ వినియోగదారుల మాసోత్సవాల్లో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రథమ బహుమతి మేఘన రూ.1500, ద్వితీయ బహుమతి సాయిజ్యోత్స్నకు రూ.1000, తృతీయ బహుమతి ఎస్ఎస్ హుమయూన్‌కు రూ.500 నగదుతోపాటు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కాలేజీ కరస్పాండెంట్ రాటకొండ గురుప్రసాద్, పేస్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ వి.ఎస్.రెడ్డి, ఉత్తమేశ్వరరావు, కాలేజీ ప్రిన్సిపాల్ రమాదేవి, డిప్యూటీ తహసీల్దార్ రెడ్డప్ప, శ్రావణరెడ్డి, శ్రీరాములు పాల్గొన్నారు.

వస్తువుల్లో కొలతలు, ధరల్లో తేడాలు వస్తే ఫిర్యాదు చేయాలి

ప్రజలకు విక్రయించే వస్తువుల్లో కొలతలు, ధరల్లో తేడా ఉంటే ఫిర్యాదు చేయాలని అన్నమయ్య, వైఎస్సార్ కడప జిల్లాల తూనికలు, కొలతల శాఖ అధికారులు నాగరాజు, రమేష్‌కుమార్‌రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సచివాలయాల నుంచి ఎంపిక చేసిన అధికారులకు లీగల్ మెట్రాలజీ చట్టం–2009, లీగల్ మెట్రాలజీ పీసీ రూల్స్–2011పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డీఎల్‌డీఓ లక్ష్మీపతి, ఎంపీడీఓ భానుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

లారీ అసోసియేషన్ ఏర్పాటును స్వాగతిస్తున్నాం



సమావేశంలో మాట్లాడుతున్న వలసపల్లె గ్రామస్తులు, లారీ అసోసియేషన్ సభ్యులు

మదనపల్లె : మండలంలోని వలసపల్లె పంచాయతీలో ది మదనపల్లె లారీ అసోసియేషన్‌కు ప్రభుత్వ స్థలం కేటాయించడం, వారు కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోవడాన్ని తాము స్వాగతిస్తున్నట్లు గ్రామస్తులతో కలిసి సచివాలయ కన్వీనర్ గంగుల్‌రెడ్డి, నాయకులు మహేష్‌రెడ్డి తెలిపారు. గురువారం వలసపల్లె క్రాస్‌లో లారీ అసోసియేషన్ సభ్యులతో కలిసి వారు మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో లారీ ట్రాన్స్‌పోర్ట్ రంగంలో విజయవాడ తర్వాత మదనపల్లె పట్టణానికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. సుమారు 30 వేల మందికి పైగా ప్రత్యక్షంగా, పరోక్షంగా లారీ డిపార్ట్‌మెంట్‌పై ఆధారపడి జీవనం సాగిస్తున్నారన్నారు. 600కు పైగా లారీలను యజమానులు దేశ నలుమూలలకు పంపుతూ ఉపాధి పొందుతున్నారన్నారు. లారీలను రోడ్డుపై నిలుపుతుండటంతో తరచూ ప్రమాదాలు జరగడం, టైర్లు, విలువైన వస్తువులు చోరీ కావడం, భద్రత లేకపోవడంతో దాదాపు 40 ఏళ్లుగా లారీ అసోసియేషన్‌కు ప్రత్యేకంగా పార్కింగ్ స్థలంతోపాటుగా కార్యాలయానికి స్థలం కేటాయించాలని ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తి చేస్తూనే ఉన్నామన్నారు. ఈ క్రమంలో ట్రాన్స్‌పోర్ట్ రంగానికి చెందిన నవాజ్‌బాషా ఎమ్మెల్యే కావడంతో, ఆయనను ది మదనపల్లె లారీ అసోసియేషన్‌కు ప్రెసిడెంట్‌గా ఎన్నుకుని, తమ సమస్యను విన్నవించామన్నారు. స్పందించిన ఆయన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డితో మాట్లాడి, వారి సూచనల మేరకు జిల్లా కలెక్టర్‌ను సంప్రదించి, వలసపల్లె పంచాయతీలో 1.83 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని మార్కెట్ ధరకు కేటాయించేందుకు సహకరించారన్నారు. దీంతో కలెక్టర్ తమ ప్రతిపాదనకు అంగీకారం తెలుపుతూ స్థల కేటాయింపునకు చర్యలు తీసుకోవాల్సిందిగా రెవెన్యూ అధికారులను ఆదేశించారన్నారు.

కొందరు వ్యక్తిగత కారణాలతో అడ్డుకుంటున్న వైనం

తమ వలసపల్లె పంచాయతీకి చెందిన కొందరు వ్యక్తులు వ్యక్తిగత కారణాలతో, దురుద్దేశంతో ఎమ్మెల్యే నవాజ్‌బాషా ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసేస్తున్నారని, అభివృద్ధిని ఎమ్మెల్యే అడ్డుకుంటున్నారని సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారం మొదలుపెట్టారన్నారు. వలసపల్లె పంచాయతీ నవోదయ కాలనీలో ప్రజలకు సౌకర్యంగా సచివాలయం నిర్మిస్తుంటే కోర్టుకు వెళ్లి స్టే తేవడం, జగనన్న లేఅవుట్‌లో పేదలకు ఇళ్లు కేటాయిస్తే.. దానిని అడ్డుకోవడం, నాయనివారిపల్లె కాలనీలో ముంపు వాసులకు ప్రభుత్వం తరపున న్యాయం చేసేందుకు ఎమ్మెల్యే సిద్ధంగా ఉన్నారని, వారి స్థలాన్ని లారీ అసోసియేషన్‌కు ఇచ్చారంటూ అవాస్తవాలు ప్రచారం చేయడం తగదన్నారు. ఎగువ దళితవాడలో ఆలయ నిర్మాణానికి టీటీడీ సాయం కోసం సంతకం పెట్టమంటే వ్యతిరేకించిన నాయకుడు ఎవరో అందరికీ తెలుసన్నారు. దయచేసి వ్యక్తిగత కక్షలు, రాజకీయ కారణాలతో వలసపల్లె పంచాయతీలో జరుగుతున్న అభివృద్ధిని అడ్డుకోవద్దని హితవు పలికారు. లారీ అసోసియేషన్ ఏర్పాటుతో గ్రామంలో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయన్నారు. కార్యక్రమంలో లారీ అసోసియేషన్ సెక్రటరీ మహబూబ్‌పీరా, వైస్ ప్రెసిడెంట్ సుధాకరనాయుడు, సభ్యులు ఖలీం, సమీ, షౌకత్, ప్రసాదరెడ్డి, సమీవుల్లా, హసేన్‌బాషా, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపొందించాలి



పీలేరు రూరల్ : అధికారులతో మాట్లాడుతున్న జేసీ ఫర్హాన్ అహ్మద్‌ఖాన్



పీలేరు : సమావేశంలో మాట్లాడుతున్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గోపాలకృష్ణ

పీలేరు రూరల్ : స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపొందించడానికి అధికారులు కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ ఫర్హాన్ అహ్మద్‌ఖాన్ అన్నారు. గురువారం పీలేరులో స్థానిక హంద్రీనీవా కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఓటర్ల జాబితాలో ఓటర్ల తొలగింపు, నమోదు బీఎల్‌వోల రిజిష్టర్లు, ఓటరు జాబితా పరిశీలించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ వచ్చే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని అధికారులు చురుగ్గా పని చేయాలన్నారు. అనంతరం బోడుమల్లువారిపల్లె, బండ్లవంక, ఆర్టీసీ నల్లగుట్ట గ్రామ సచివాలయాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో హంద్రీనీవా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గోపాలకృష్ణ, తహసీల్దార్ ధనుంజయ పాల్గొన్నారు.

ఓటర్ల చేర్పులు, మార్పులపై దృష్టి సారించాలి

పీలేరు : ఓటర్ల చేర్పులు, మార్పులపై ప్రత్యేక దృష్టి సారించాలని హంద్రీనీవా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గోపాలకృష్ణ అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభ్యర్థుల నుంచి వచ్చిన ఫారం 6, ఫారం 7లను క్షుణ్ణంగా పరిశీలించాలని కోరారు. అలాగే ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై సెక్టోరియల్ అధికారులు పూర్తి స్థాయి అవగాహన కల్గి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల తహసీల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఈవీఎంలపై అవగాహన

తంబళ్లపల్లె : ఎన్నికల్లో వినియోగించే ఈవీఎంలపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని సెక్టోరియల్ ఆఫీసర్ శ్రీహరి తెలిపారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ఈవీఎం మిషన్లపై గురువారం దాదంవడ్డిపల్లె, పంచాలమర్రి, ఎర్రసానిపల్లె, ఎద్దులవారిపల్లె పోలింగ్ కేంద్రాలలో ఈవీఎం మిషన్లపై అవగాహన సదస్సులు జరిగాయి. ఈవీఎంల ఏర్పాటు, నిర్వహణ, ఓటు వేసే విధానంపై ప్రయోగాత్మకంగా వివరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు, డెమో ఆఫీసర్ కేవిన్, వీఆర్వో వెంకటరమణ, పంచాయతీ కార్యదర్శులు రఘు, గీతాలక్ష్మీ, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

నిమ్మనపల్లె : మండలంలోని సామకోటవారిపల్లె, వెంగంవారిపల్లె, అగ్రహారం, మండంవారిపల్లె, బాలినాయునిపల్లె పోలింగ్ కేంద్రాల వద్ద ప్రజలకు ఈవీఎంలపై అవగాహన కల్పిస్తూ మాక్ పోలింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈఓ నారాయణ, వివిధ పార్టీల నాయకులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్‌ఓలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నష్టపరిహారం అందించి ఆదుకోండి

మదనపల్లె : మదనపల్లె–బోయకొండ రహదారిపై వలసపల్లె సమీపంలో కల్వర్టు నిర్మాణంతో కోళ్ల ఫారం షెడ్‌లు నీటమునిగి సుమారు 6,500 వరకు కోడిపిల్లలు మృత్యువాత పడి, రూ.5 లక్షల వరకు నష్టం వాటిల్లిన ఘటన బుధవారం రాత్రి జరిగింది. వలసపల్లెకు చెందిన రైతు చిన్నపరెడ్డి గ్రామ సమీపంలోని తనకున్న మూడెకరాల పొలంలో మూడు కోళ్లఫారం షెడ్‌లు నిర్మించుకుని, అందులో కోళ్లను పెంచడం ద్వారా జీవనోపాధి పొందుతున్నాడు. మదనపల్లె–బోయకొండ రహదారి వెడల్పులో భాగంగా కోళ్లఫారంకు సమీపంలో కొత్తగా కల్వర్టు నిర్మించారు. నిర్మాణ సమయంలో రైతు చిన్నపరెడ్డి, గతంలో ఇక్కడ తూము లేదని కల్వర్టు నిర్మించవద్దని అభ్యంతరం చెప్పినా కాంట్రాక్టర్ పట్టించుకోలేదన్నారు. మూడు రోజులుగా తుఫాను ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు రాత్రి సమయంలో... పల్లపుప్రాంతం నుంచి నీరు కల్వర్టు ద్వారా కోళ్ల ఫారంలోకి రావడంతో దాదాపు 32 మూటలకు పైగా వరిధాన్యం, 40 మూటల కోళ్ల ఫీడ్ తడిసిపోవడంతో పాటుగా షెడ్లలోని 6,500 కోడిపిల్లలు మృతి చెందాయన్నారు. గురువారం తెల్లవారుజామున తాము షెడ్‌లోకి వెళ్లి చూడగా, మొత్తం జలమయం అయి, కోళ్లు మరణించి ఉండటం గుర్తించామన్నారు. సమాచారాన్ని స్థానిక వీఆర్వోకు, మండల తహసీల్దార్‌కు తెలిపామన్నారు. తమకు కోళ్లఫారం షెడ్‌లు తప్ప వేరే జీవనాధారం లేదని, ప్రభుత్వం తమకు జరిగిన నష్టానికి పరిహారం మంజూరు చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

11న వీసీకే జిల్లా స్థాయి సమావేశం

కలికిరి : పీలేరు పట్టణంలో ఈ నెల 11న జరగనున్న వీసీకే జిల్లా స్థాయి ప్రతినిధుల సమావేశాన్ని విజయవంతం చేయాలని వీసీకే రాష్ట్ర సహాయ కార్యదర్శి పి.శ్రీనివాసులు తెలిపారు. కలికిరి పట్టణంలో బాస్, వీసీకే నాయకులతో సమావేశమై కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికలలో వీసీకే అవలంబించే పద్ధతి, బహుజనుల అభ్యున్నతి, భవిష్యత్తు కార్యాచరణ తదితరాలపై వీసీకే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీటీఎం శివప్రసాద్ అధ్యక్షతన చర్చించడం జరుగుతుందన్నారు. కార్యక్రమానికి బాస్, వీసీకే నాయకులు, కార్యకర్తలు హాజరవ్వాలని కోరారు.



సంక్షేమ సారథి సీఎం జగన్



మదనపల్లె : బ్రోచర్స్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే నవాజ్‌బాషా



కురబలకోట : మాట్లాడుతున్న ఎంపీపీ దస్తగిరి



పెద్దతిప్పసముద్రం : సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరిస్తున్న నేతలు

మదనపల్లె : రాష్ట్రంలో అనేక పథకాలు అమలు చేస్తూ, పేదల జీవితాలకు వెలుగులు తెచ్చిన సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ సారథిలా నిలిచారని ఎమ్మెల్యే నవాజ్‌బాషా అన్నారు. గురువారం పట్టణంలోని 21వ వార్డు దక్నీపేట, 27వ వార్డు కృష్ణానగర్ వార్డు సచివాలయాల పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా సచివాలయాల్లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో వివిధ పథకాల రూపంలో ప్రజలకు కలిగిన లబ్దిని తెలిపే వివరాలతో కూడిన డిజిటల్ బోర్డులను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. కుల, మత, ప్రాంత, పార్టీ భేదాలు చూడకుండా, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. ప్రజలు తమ చల్లని దీవెనలు, ఆశీస్సులు జగనన్నకు అందించి, మరోసారి వైఎస్సార్‌సీపీకి ఘన విజయాన్ని తీసుకురావాలన్నారు. అనంతరం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే బ్రోచర్స్‌ను ఆవిష్కరించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జింకాచలపతి, కౌన్సిలర్లు షర్మిలా భాను, ఎన్.ఇర్ఫాన్‌ఖాన్, షేక్ కరీముల్లా, డిష్ రామకృష్ణారెడ్డి, ఆర్.వి.శివారెడ్డి, రామిశెట్టిశివయ్య, ఎస్వీ రమణ, రేణుక, వినుతాభాయి, ఎం.వి.రమణ, మార్కెట్‌కమిటీ డైరెక్టర్ తట్టి శ్రీనివాసులురెడ్డి, జేసీఎస్ కన్వీనర్ బావాజీ, మునిశేఖర్, గుండ్లూరురఫీ, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

జగన్‌తోనే జన సంక్షేమం

కురబలకోట : జన సంక్షేమం కోసం మళ్లీ జగనే సీఎం కావాల్సిన ఆవశ్యకత ఉందని ఎంపీపీ బి.దస్తగిరి, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు బైసాని చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. ముదివేడు, దాదంవారిపల్లెలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి నిత్యం ప్రజల్లో ఉంటూ అభివృద్ధికి సరి కొత్త బాటలు వేశారన్నారు. నాయకులు ఆర్సీ ఈశ్వర్ రెడ్డి, ఎం.అంజాద్ ఖాన్, శ్రీనివాసులు, మధు, క్రాస్ నారాయణరెడ్డి, ఆర్సీ ఈశ్వర్‌రెడ్డి, కరీముల్లా, రామప్ప నాయుడు తదితరులు పాల్గొన్నారు.

జనం మెచ్చిన నేత జగనన్న

పెద్దతిప్పసముద్రం : రాష్ట్ర ప్రజలు మెచ్చిన నేత ముఖ్యమంత్రి జగనన్న అని ఎంపీపీ మహమూద్, జెడ్పీటీసీ శివన్న, జేసీఎస్ కన్వీనర్ డ్రిప్ రమణ అన్నారు. మండలంలోని టి.సదుం సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించి సదరు పంచాయతీలో లబ్ధిదారులకు వివిధ పథకాల ద్వారా మంజూరైన నిధులను వివరించారు. ఎంపీడీవో గిరిధర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పీఎస్ మధు, సురేంద్ర యాదవ్, ఆంజినేయరెడ్డి, మంజునాథ్, విజయ్‌కుమార్, పూల గిరీష్, బొమ్మె వెంకట్, ఈశ్వర్‌రెడ్డి, నవీన్, మధు, రవికుమార్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

